Reg. No. M. 258      సం॥ చందా రు 4-0-0




నెల్లూరుజిల్లా జమీందారీ రైతు సంఘపక్షమున

ప్రతి ఆదివారము ప్రకటింపబడును.

సంపుటము ౧    23-3-30    నెల్లూరు    సంచిక

## కృషీవలుడు.

"సైరికా, నీవు భారతక్ష్మాతలాత్మ
గౌరవపవిత్రమూర్తివి! శూరమణివి!
ధారుణీపతి పాలనదండమెపుడు
నీహాలంబుకన్నను బ్రోద్ధనీయమగునె?"

"దైనికావశ్యకమ్ముల దాఁటిపోవ
వెగుర తెక్కలురాని నీయిచ్ఛలెపుడు;
శైరుపచ్చరె యవధిగాఁ బ్రాఁకుచుండు
నీవిచారము, సాహాయ్య, నిపుణతయును"

"పొద్దుపొడిచినదాదిగాఁ బొద్దుగ్రుంకు
వఱకుఁ గష్టింతువేగాని యిరుగుపొరుగు
వారినంపదకై యీసుఁగూరఁబోవ
వెంతనిర్మలమోయి, నీహృదయకళిక!"

"పల్లెమొల్లమె సర్వప్రపంచసీమ!
ప్రియయొకర్తె రమణీయవిగ్రహంబు!
బంగరుంబంటపొలములే భాగ్యనిధులు!
అనుదినపరిశ్రమమె మతమగునునీకు."

"ఉండితిన్నను లేక వస్తున్నఁగాని
యానచేయవు పరులకష్టార్జితంబు !
నాఁకలెత్తక నీవంచకరగు నటివి

# మునగాల జమీ రైతుల మహాజన సభ.

తే 23-2-1930 దీన సాయంత్రం 3½ గంటలకు మునగాల గ్రామములో మహారాజశ్రీ నోరి వెంకటేశ్వర్లుగారి యాజమాన్యమునకు క్రింద మునగాల జమీందారీ రైతుల మహాజనసభకు హాజరైన రైతులు 3000 మంది. శ్రీయుత టి. ప్రకాశం పంతులు గారు సభకు అధ్యక్షత వహించుటకు అంగీకరించినను కొన్ని కారణాంతరములచే రాలేక పోయిరి. గాని శ్రీయుత దాసు త్రివిక్రమ రావు పంతులు బారిష్టరుగారు అంగీకరించి రాలేక పోయిరి. యీ రైతు లాందోళన కేవలము బూటకమనిన్ని మునగాల రాజాప్రజారంజకుడని చెప్పుటకు గాను యీ ప్రోత్సాహకనే నడిగూడెం గ్రామములో రాజాగారి పోటో హాస్పిటల్ యందు బెజవాడ సబ్ కలెక్టరు వి. యస్. హేజిమోడీగారిచే బహిరంగ పర్చుటకును, టీపార్టీ నొసంగుటకున్ను నడిగూడెం డాక్టరు యలమంచిలి సత్యనారాయణ చౌదరిగారి ద్వారా గొప్ప ఆర్భాటము చేసిరి. బెజవాడ నుంచి సి. కె. రెడ్డి. ఏ. కాళేశ్వరరావు, గూడూరు లక్ష్మణ రావు, డి. టి. రావు, టి. వెంకటేశ్వరరావు, సబ్ కలెక్టరు, వీరి హెడ్ గుమాస్తా సుబ్రహ్మణ్యనాయుడు, పోటోగ్రాఫరు శి. వి. రత్నం. యక్జిక్యూటివ్ యింజనీయరు మొదలగు వుద్యోగస్తులు 1 1/2 డజను మనుష్యులు హాజరైరి అని తెలియుచున్నది. మునగాల జమీలోని రైతు లెవ్వరైనను నడిగూడెం టీపార్టికి వెళ్ళకుండా బహిష్కరించిరి. మునగాల జమీలోని 42 గ్రామములందలి రైతులు పట్టుదలతో తమ రైతుల సభకు మునగాలకు వచ్చిరి. మునగాల గ్రామములో జరిగిన రయితుల మహాజన సభలో గావింపబడిన తీర్మానములు—

1.వ తీర్మానము.

" మునగాల జమీ రైతులను బలవంతముల చేధించి కష్టముల పాలుచేయుచున్న మునగాల రాజా నాయని వెంకటరంగారావు బహద్దర్ జమీందారుగారి పరిపాలన రైతులు భరింపజాలనిదిగనున్నదనిన్ని ప్రభుత్వమువారు వెంటనే సదరు కష్టములను తొలగించ వలసినదని యీ సభవారు మరీను ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ప్ర. యలకాల లక్ష్మారెడ్డిగారు, (రేపాల)
అ. రాంపల్లి లక్ష్మయ్యగారు, (చాకిరాల)
చిల్లంచెర్ల అప్పయ్యగారు, (మునగాల)

2 వ తీర్మానము.

" బెజవాడ సబ్ కలెక్టరుగారి హెడ్డు గుమాస్తా యలమంచిలి సుబ్బయ్య నాయుడుగారి తమ్ముడున్ను నడిగూడెంలో డాక్టరుగా నున్న యలమంచిలి సత్యనారాయణ చౌదరీగారు మునగాల రాజాగారి పోటో నడిగూడెం హాస్పటల్లో బహిరంగపర్చు ఆర్భాటమంతయు కేవలము బూటకమని యీ సభవారు విశ్వసించుచున్నారు"

ప్ర. నెల్లి కోటయ్యగారు, (నడిగూడెం)
అ. యలకాల లక్ష్మారెడ్డిగారు. (రేపాల)
గొల్ల వెంకయ్యగారు, (జగన్నాథపురం.)

### "మునగాల జమీ రైతుల దుర్భర స్థితి"

మునగాల జమీ 42 గ్రామములు కృష్ణామండలములో నలువైపుల నైజాము రాష్ట్రముచే చుట్టి వేయబడి వుదారవ్యవహారులని, జాతీయోద్యమ సానుభూతులని, విద్యాధిక్యులని పేర్వడసిన శ్రీ రాజానాయని వెంకటరంగారావు బహద్దర్ జమీందారుగారి పరిపాలనలో నున్నది. ఆంధ్రదేశములో వుద్భవించిన చరిత్రజాతీయోద్యమమును, గ్రంథాలయములు, నవలాగ్రంథమాలలకును, దీనబంధు, పత్రికలకును, రాజపోషకులుగ పేరు వేయించుకొని, ఆంధ్రదేశములోని పూరపాలలలో సైతము ఆయనను మంచివాడని తెల్పుకొనునట్లు చేసిన మునగాల రాజాగారి జమీ పరిపాలన కేవలము రాక్షస కృత్యములతోను జులుముతోను నిండియున్నదనిన్ని. అతి అమాయకులును, నిరక్షరాస్యులును, నిరుపేదలును, రాజ్యాంగమునకు ఆధారభూతులును అయిన మునగాల జమీ రైతుల స్థితి దుర్భరముగను, భరింపజాలనిదిగ నున్న దనిన్ని మనవి చేయుచున్నాము, గత 10, 12 సంవత్సరముల నుండి మునగాల జమీరైతులు దుస్థితిని గురించి ఘోషిల్లుచుండినను అరణ్య రోదనములాయెను. ఆ జమీ రైతుల యిక్కట్టుల నిట కొన్నిటి సుదాహరించుచున్నాము.

(1) మునగాల జమీ గ్రామములన్నియు గవర్నమెంటు సర్వే చేయబడక జమీందారుగారే స్వంతముగ సర్వే చేయించి పట్టా ముచ్చిలికాలు వ్రాయించిరి. న్యాయముగ రైతా ధీనములోనున్న భూమి య 40 లయితే పట్టాలలో రాజాగారు చేయించిన అంకెలు య 60 లుగ నుంటూ శిస్తు వసూలు చేయుచుండిరి.

(2) నిర్బంధము మీద భరింపజాలని దుష్ట వర్తనము పట్టా ముచ్చిలికాలలో వ్రాయించి విద్యావాసన లేని రైతులను చిటికి మాటికి కోర్టులకు త్రిప్పుట.

(3) జమీ గ్రామములలో పక్క రాజాగారి నివాసస్థలమైన నడిగూడెం గ్రామములో తప్ప మిగతా వాటిలో యెలిమెంటరీ పాఠశాలలు లేకుండ చేయుట.

(4) 1908 సం॥ దున్కలా తరువాత రైతా ధీనపు భూములలోని చెట్లయందు హక్కు లేకుండ చేసి వ్యవసాయపనిముట్లకు డబ్బు వసూలు చేయుట.

(5) జమీలోని పంట చెర్వులకు మొదలగు, మారిక, ఖాన్లను వ్యత్యాసమునించి రైతు పాగు భూములకు సకాలములోను అవసరమున్న పుడును, నీరు యివ్వక పంటలను నష్టములు కలుగజేయుటయు, రాజాగారి స్వంత భూములకు మాత్రము నీరు సమృద్ధిగా పెట్టుకొని పండించుకొనుటయు.

(6) న్యాయముగా పంటలు పొందవలసిన రిమీషన్ యివ్వ ఆచారమున్నను రిమీషన్ యివ్వకుండుటయు, శిస్తు అడిగిన పరిహారము చెల్లించకపోయినచో వారి గుంజలు కట్టించి బండలు మోయుటకు పెట్టుటయు, రయితుల పశువులను తోలుకొనిపోవుటయు జరుగుచుండుట.

(7). మునగాలజమీ 42 గ్రామములలో జరిగే అన్ని సివిల్ క్రిమినల్ వ్యవహారములు రాజాగారు పంచాయతీ మూలకముగ వ్యవహరించుటయు, ధనాపేక్షతో నెపము మన ప్రజలనుండి అపరాధములను గుంజుట.

(8) రయితుల పట్టాభూములలో తీయించుకున్న స్వంత నూతులక్రింద చేయుచున్న పల్లపు పాగుకు య 1 కి రు 12—0—0 లు, రు 8—0—0 చొప్పున సీలేరు వసూలు చేయుట.